ప్రజాశక్తి
ఆదివారం 10 మార్చి 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు

బిల్లులు బిగ్గట్టి..!

- ఎన్నికల షెడ్యూల్ గడువు సమీపిస్తున్నా కరుణించని ప్రభుత్వం
- అయోమయంలో కాంట్రాక్టర్లు, అధికారులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూలు త్వరలో విడుదల కానుండటంతో ప్రభుత్వ శాఖలకు రావాల్సిన నిధులు ఇప్పట్లో వచ్చే అవకాశాలు కన్పించడం లేదు. ప్రధానంగా వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లు చేసిన పనులకు పలు శాఖల్లో దాదాపు 9 నెలలకుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రధానంగా ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, మునిసిపల్ పరిపాలనశాఖ, మార్కెటింగ్, గ్రామపంచాయతీల్లో చేసిన పనులతో పాటు నేరుగా ప్రభుత్వం వివిధ పద్దుల కేటాయించిన పనులకు బిల్లులు ప్రభుత్వ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నిధులు సిఎఫ్‌ఎంఎస్ ద్వారా సంబంధిత కాంట్రాక్టు సంస్థలకు, కాంట్రాక్టర్లుకు రావాల్సి ఉంది. సిఎఫ్‌ఎంఎస్‌లో నిధులు విడుదలలో తీవ్ర జాప్యమవుతోంది. జిల్లా మొత్తం మీద వివిధ శాఖలు సిఎఫ్‌ఎంఎస్‌లో అప్‌లోడ్ చేసిన బిల్లులు కూడా రావడం లేదని చెబుతున్నారు. దాదాపు రూ.250 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిసింది.

ఎన్నికల షెడ్యూలు విడుదల తరువాత ప్రభుత్వానికి అధికారం ఉండదు. దీంతో అత్యవసరమైన బిల్లులు మినహా రానున్న మూడునెలల్లో వివిధ శాఖలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండే అవకాశంఉంది. అంతేగాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటం వల్ల కొత్త ప్రభుత్వం వచ్చే వరకు బిల్లులు క్లియర్ అయ్యే అవకాశం లేకపోవడంతో కొన్ని శాఖల్లో రెండునెలలుగా ఎక్కువ మంది కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేయడంలేదు. సహజంగా వేసవిలో రహదారుల, భవనాల శాఖ, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో భారీగా పనులు జరుగుతుంటాయి. కానీ ఈసారి ఎన్నికల నేపథ్యంలో పనులు నిర్వహించేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.

2019లో కూడా గత ప్రభుత్వం ఇలాగే ఎన్నికల ముందు కోట్లాది రూపాయిల బిల్లులు పెండింగ్‌లోపెట్టింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నిధుల విడుదలకు తీవ్ర జాప్యం చేసింది. దీంతో కాంట్రాక్టర్లు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికార యంత్రాంగం, ప్రభుత్వ పెద్దలు కూడా ఎన్నికలపైనే దృష్టి సారించడం వల్ల వేసవిలో చేయాల్సిన పనులపై ఇంత వరకు కార్యాచరణ రూపొందించ లేదు. అంతేగాక గతేడాది నిర్వహించిన పనులకు ఇంత వరకు బిల్లులు రాకపోవడంతో ఆయాశాఖలు కూడా కొత్తపనులను పట్టించుకోవడం లేదు. ప్రధానంగా నీటిపారుదల శాఖలో వేసవిలో చేపట్టాల్సిన మరమ్మతులపై కార్యాచరణ ప్రకటించలేదు. గతేడాది కూడా పనులు ఆలస్యంగా చేపట్టడం వల్ల చివరి భూములు నీరందక, ఎగువ భూముల్లో నీరు పారక ముంపు సమస్యలు ఏర్పడి ఖరీఫ్‌లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

అభివృద్ధి పనులతో పాలనా పరంగా నిర్వహించేపనులకు సంబంధించిన బిల్లులకు కూడా నిధులు రావడంలేదు. నిధుల ఇవ్వకపోవడం వల్ల గుంటూరు ఛానల్ విస్తరణ, పొడిగింపు, వరికపూడి శెల ఎత్తిపోతల వంటి కీలకమైన పథకాలు గత ఐదేళ్లలో ఏమాత్రమూ ముందుకు పడలేదు. కొంత కాలంగా గుంటూరులో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితమయ్యాయి. రూ.168 కోట్ల అంచనాలతో కూరగాయల మార్కెట్ స్థలంలో బహుళ అంతస్తుల సముదాయం నిర్మించాలనే ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. శంకర్ విలాస్ వద్ద ఆర్వోబి విస్తరణ, పొడిగింపు, నగరంలో నిలిచిపోయిన భూగర్భ డ్రైనేజి పనుల పునరుద్ధరణ, శ్యామలానగర్, సంజీవనగర్ ఆర్‌యూబి తదితర పనులు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఎన్నికలు షెడ్యూలు రానుండటంతో ఈ పనులకు ఎప్పటికి మోక్షం లభిస్తుందనేది ప్రశ్నార్థకమైంది.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

బిజెపితో పొత్తు అనైతికం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

బిజెపితో టిడిపి, జనసేన పార్టీల పొత్తు అనైతికమని, ప్రజలు దీన్ని అంగీకరించరని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం మంగళగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శనివారం రాత్రి తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో జరిగింది. సమావేశానికి సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు అధ్యక్షతన వహించగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా పదేళ్ల కావాలని అడిగిన బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్లేటు ఫిరాయించిందని విమర్శించారు. రాష్ట్రానికి బిజెపి ఏం న్యాయం చేసిందని టిడిపి, జనసేన పొత్తు పెట్టుకున్నాయని ప్రశ్నించారు. రాజ్యాంగ వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న బిజెపి, దాని అంటకాగుతున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపినీ ప్రజలు దూరంగా పెట్టాలన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓటమి.. జీవిత పాఠాన్ని నేర్పుతుంది

వర్సిటీలో విశిష్ట మహిళా పురస్కారం అందుకున్న సినీనటి రాధిక

5లో

జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం

రూ.2 కోట్ల పత్తి దగ్ధం

ప్రజాశక్తి - యడ్లపాడు : మండలం పరిధి తిమ్మాపురంలోని లక్ష్మీగణపతి జిన్నంగ్ మిల్లులో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ మిల్లును కెవి నారాయణ మేనేజింగ్ డైరెక్టర్‌గా దశబ్దకాలంగా నిర్వహిస్తున్నారు. ముడి పత్తిని ప్రాసెస్ చేసేందుకు శనివారం మధ్యాహ్నం రెండు గంటలప్పుడు సరుకును గోదాములోకి తరలిస్తుండగా ట్రాక్టర్ డోజర్ నుంచి రవ్వలు వచ్చి పత్తికి అంటుకుని మంటలు వ్యాపించాయి. అప్పటికే గాలులు ఎక్కువగా ఉండడంతో మంటలు త్వరాగా వ్యాపించి గోదాములోని 2500 క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. పత్తి మార్కెట్ ధర ప్రస్తుతం క్వింటాళ్ రూ.7600 ఉందని, దీని ప్రకారం సుమారు రూ.రెండు కోట్ల నష్టం వాటిల్లిందని మిల్లు ఎమ్‌డి కెవి నారాయణ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే మిల్లు వాహనాలతో పాటు చిలకలూరిపేట, నరసరావుపేట నుండి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసేందుకు గంటపాటు శ్రమించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

సభలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

అన్ని పార్టీలూ మహిళా మేనిఫెస్టోను ప్రకటించాలి

- మద్యం, మత్తు పదార్థాల నిషేదానికి స్పష్టమైన హామీనివ్వాలి
- మహిళా దినోత్సవ సభలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

ప్రజాశక్తి - దుగ్గిరాల

వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మహిళా మేనిఫెస్టోను ప్రవేశపెట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని మంచికలపూడిలో ఐద్వా బహిరంగ సభ శనివారం నిర్వహించారు. సభకు ఐద్వా మండల అధ్యక్షులు డి.స్వర్ణగౌరీ అధ్యక్షత వహించారు. రమాదేవి మాట్లాడుతూ గ్యాస్, నిత్యావసర ధరలు వీపరీతంగా పెరుగుతున్నాయని, ఈ భారం మహిళలపై తీవ్రంగా ఉందని అన్నారు. నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి హామీని హక్కుగా కల్పించాలని, తద్వారా మహిళల ఆర్థిక పరస్థితులు మెరుగవుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరికీ ఏడాదిలో 200 రోజులు ఉపాధి హామీ పని దినాలు కల్పించాలన్నారు. పట్టణాల్లోనూ ఉపాధి హామీ పనులు కల్పించేందుకు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలు పెట్టాలని, ఈ అంశాలను మహిళా మేనిఫెస్టోల్లో పొందుపర్చాలని

2లో

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పోరాటాలతో కేంద్రం మెడలు వంచాలి

- 14న ఢిల్లీలో ఎస్‌కెఎం భారీ బహిరంగ సభ
- సంఘీభావంగా జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు
- జయప్రదానికి రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 540 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఈనెల 14న నిర్వహించే భారీ బహిరంగ సభను రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు జయప్రదం చేయాలని రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు పిలుపునిచ్చారు. ఢిల్లీ బహిరంగ సభకు సంఘీభావంగా జిల్లా, మండల కేంద్రాల్లో జరిగే కార్మిక, కర్షక ఐక్యతా ర్యాలీల్లో ప్రజలు పాల్గొనాలని కోరారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని ప్రజాసంఘాల కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన గోపాలరావు మాట్లాడుతూ మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు

2లో

రూ. లక్ష విలువ గల సర్జికల్స్ బహుకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కోసం స్వచ్ఛంద సేవా సంస్థల అందిస్తున్న సహకారం మరువలేమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. శనివారం శ్రీనివాస శివరాం మెడికల్స్ ఏజెన్సీ లక్ష విలువ గల సర్జికల్ కిట్ ను సూపరింటెండెంట్ కు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రోగులకు ఎంతో అవసరమైన సర్జికల్ కిట్ ల ను అందించడం సంతోషకరమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బయో మెడికల్ ఇంజనీర్ చంద్ర శేఖర్, రాంబాబు, రాధా రాణి పాల్గొన్నారు.

జోసిల్ కంపెనీలో జాతీయ భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు జోసిల్ కంపెనీలో శనివారం 53వ జాతీయ భద్రతారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈనెల 4వ తారీఖు నుండి 10వ తారీఖు వరకు జరిగిన ఈ వారోత్సవాల కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కంపెనీ సెక్రటరీ డీజీఎం ఫైనాన్స్ కోట రఘురాం మాట్లాడుతూ కంపెనీలో భద్రత ప్రమాణాల రిత్యా కంపెనీ యాజమాన్యం లక్షలాది రూపాయలను హెచ్చించి ప్రమాద నియంత్రణ ఆధునిక సామాగ్రిని అందుబాటులో ఉంచుతుందన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు నిష్ణాతులైన అనుభవజ్ఞులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. కంపెనీలు సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నియంత్రణకు కషి చేయాలని తెలిపారు. కంపెనీ ప్రొడక్షన్ జనరల్ మేనేజర్ జానీ భాష మాట్లాడుతూ అభద్రత చర్య, అభద్రత పరిస్థితిలలో, భద్రత చర్య ల వలనే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. కంపెనీలో కెమికల్స్ సేఫ్టీ నిబంధనల వినియోగం ఆయా విభాగాల సిబ్బంది తప్పక పాటించాలని తెలిపారు. కంపెనీ సిబ్బందికి ప్రతి సంవత్సరము ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారోత్సవాల పురస్కరించుకొని పలు రకాల ఎస్ ఏ రైటింగ్స్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ అడ్వైజర్లు యడ్లపాటి భాను ప్రసాద్, రామినేని బెనర్జీ బాబు, వివిధ విభాగాల మేనేజర్లు ఇంజనీర్లు, వర్కర్స్, స్టాప్ పాల్గొన్నారు.

న్యాయవాదుల పోరాటానికి మద్దతు : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపికి పోలీసుల మద్దతు వుంటే టిడిపికి న్యాయవాదులు మద్ధతు ఉందని టిడిపి గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. జిల్లా టిడిపి కార్యాలయంలో జిల్లా టిడిపి లీగల్ సెల్ సమావేశం శనివారం జరిగింది. సభకు లీగల్ సెల్ అధ్యక్షుడు చుక్కపల్లి రమేష్ అధ్యక్షత వహించారు. వైసిపిపాలనలో న్యాయ మూర్తులు, న్యాయవాదులపై దాడులు జరిగాయన్నారు. వైసిపి ప్రభుత్వ దాష్టికాలపై న్యాయవాదులు విరోచితంగా పోరాడారని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీకే సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూహక్కు చట్టంపై 60 రోజులుగా తాము పోరాటం చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎందరో తమ పోరాటానికి మద్దతిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కూడా తమ పోరాట శిబిరాన్ని సందర్శించారని, టిడిపి ప్రభుత్వం వచ్చాక కచ్చితంగా సహకరిస్తామని తెలిపారన్నారు. డాక్టర్ పెమ్మసాని కూడా తమ పోరాట శిబిరాన్ని ఒకసారి సందర్శించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సీనియర్ న్యాయవాది దొడ్డాల కోటేశ్వరరావు, రాష్ట్ర ఐటీడీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ శాఖమూరి రేవతి, జి బి ఏ ప్రెసిడెంట్ కెవికె సురేష్, రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ట్రాఫిక్ ఆంక్షలు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

మేదరమెట్ల వద్ద ఆదివారం జరగనున్న సిద్ధం సభ దృష్ట్యా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్టు జిల్లా ఎస్‌పి తుషార్ దూడి తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజలు సభకు విచ్చేసే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వాహ నాలను దారి మళ్లించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 6గంటలనుంచి విజయవాడ, గుంటూరు నుండి జాతీయరహదారిపై ఒంగోలు, చెన్నై వైపు వెళ్ళు వాహనాలను బుడంపాడు అడ్డరోడ్డు నుండి పొన్నూరు, బాపట్ల, చీరాల, త్రోవగుంట మీదుగా దారి మళ్లిస్తున్నట్టు తెలిపారు. గుంటూరు టౌన్ నుండి ఒంగోలు వెళ్ళు వాహనాలు ఎటుకూరు జంక్షన్ నుండి ప్రత్తిపాడు, పర్చురు, ఇంకొల్లు, నాగులుప్పలపాడు, త్రోవగుంట, ఒంగోలు వైపు వెళ్లాలన్నారు. గుంటూరు నుండి నరసరావుపేట మీదుగా ఒంగోలు వెళ్ళవలసిన వాహనములు చుట్టుగుంట, పేరేచర్ల, ఫిరంగిపురం, నరసరావుపేట, సంతమాగులూరు అడ్డరోడ్డు జంక్షన్, అద్దంకి, మేదరమెట్ల మీదుగా ఒంగోలు వెళ్లాలని కోరారు. 16 వ నంబర్ జాతీయ రహదారి పై బొల్లాపల్లి టోల్ ప్లాజా నుండి బొల్లాపల్లి మేదరమెట్ల వరకు ఎటువంటి వాహనాలను అనుమతించబడ వన్నారు. కేవలం సిద్ధం సభ ప్రాంగణానికి వచ్చు వాహనాలను మాత్రమేలి అనుమతిస్తామన్నారు.

250 మందికి కేన్సర్ పరీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో తాడేపల్లి పట్టణంలోని మహానాడు టీడీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని శనివారం నారా బ్రహ్మణి, నందమూరి వసుంధరాదేవి ప్రారభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్స్ ఇన్‌స్టిట్యూట్ నుంచి వచ్చిన అత్యుత్తమ వైద్యుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఉచిత క్యేన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో పాప్ స్మెర్, మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే సదుపాయాలను 250 మందికి పైగా వియోగించుకున్నారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ కేన్సర్ అనేది మందులేని జబ్బు కాదని ముందస్తుగా గుర్తిస్తే తప్పనిసరిగా అరికట్టగలుగుతామని అన్నారు. సరైన అవగాహన లేక చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు చెప్పారు. చాలా కేసుల్లో వ్యాధి తీవ్రత పెరిగిన తర్వాత గుర్తిస్తుండటంతో పరిస్థితి చేయి దాటిపోతుందన్నారు. ప్రజలందరూ తమ జీవనశైలినీ మార్చుకుని తమతో పాటు తమ కుటుంబాల్లో నిజమైన మార్పును తీసుకురావాలన్నారు. ప్రజలను క్యాన్సర్ బారి నుంచి కాపాడుకోవడానికి ఇటువంటి వైద్యశిబిరాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ఆదివారం తాడేపల్లి పట్టణ టిడిపి కార్యాలయం పక్కన ఉన్న సంజీవని ఆరోగ్య కేంద్రం వద్ద ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్స్ ఇన్‌స్టిట్యూట్ సీఈవో డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్లు శరత్ కుమార్, సులోచన రాణి, స్వర్ణ కుమారి, సునీల్ పాల్గొన్నారు.

అడవితక్కెళ్లపాడు వద్ద కారు బీభత్సం - వలస కూలీ మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రూరల్ మండలం అడవితక్కెళ్లపాడు వద్ద కారు అదుపుతప్పి ఇళ్లలోకి వెళ్లింది. కర్నూలు నుండి బతుకుదెరువు కోసం వచ్చిన వలస కూలీల పై కారు దూసుకువెళ్లడంతో ఒక మహిళా కూలి దుర్మరణం పాలయ్యారు. కర్నూలు జిల్లాకు చెందిన సునీత (45) మృతి చెందగా లత అనేమహిళ తీవ్రంగా గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు మద్యం మత్తులో వేగంగా నడుపుతూ అదుపుతప్పి రోడ్డుకు అవతల వున్నఇళ్లలోకి దూసుకువెళ్లి ప్రమాదానికి కారకులయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న నల్లపాడు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గోరంట్ల, అమరావతి రోడ్డు, ఏటుకూరు ప్రాంతాల్లో నివాసం ఉండే ముగ్గురు యువకులపై కేసు నమోదు చేశారు.

సందడి చేస్తూ ఊళ్లకు ప్రభలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం కోటప్పకొండ తిరునాళ్లకు వెళ్లిన ప్రభలు శనివారం సొంతూళ్లకు చేరాయి. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంతో పాటు లింగంగుంట్ల, యలమంద, గురవాయపాలెం తదితర గ్రామాలకు ప్రభలు భారీ ఊరేగింపు, మేళతాళాలు తప్పెట్ల నడుమ వెనుదిరిగాయి. ఈ సందర్భంగా ప్రభల వద్ద యువకులతోపాటు మహిళలు సైతం ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ప్రభల రాకపోకల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను విద్యుత్ శాఖాధికారులు నిలిపేశారు. ప్రభలు వెళ్లినానంతరం పునరుద్ధరించారు.

పొన్నపాటి చారిటబుల్ ట్రస్ట్ అన్నదానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తరలివచ్చిన ప్రభలు శనివారం సాయంత్రం వరకు తిరిగివస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రభ నిర్వాహకులకు భక్తులకు పొన్నపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు లింగంగుంట్ల గ్రామ పెద్ద పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా కోటప్పకొండ తిరుణాళ్ల నుండి వెను తిరిగిన భక్తులకు ప్రభ నిర్వాహకులకు ఉచిత భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఉచిత భోజనం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతప్తినిస్తుందని ఈశ్వర రెడ్డి పేర్కొన్నారు. వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ పొన్నపాటి విజయ కష్ణారెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో 20 ఏళ్లుగా వేసవి కాలంలో నరసరావుపేటలో మంచినీరు, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో టస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు.

సాంస్కృతిక ప్రదర్శనలిస్తున్న చిన్నారులు

అన్ని పార్టీలూ మహిళా మేనిఫెస్టోను ప్రకటించాలి

(మొదటిపేజీతరువాయి)

కోరారు. కోటి 4 లక్షల మంది ఉన్న డ్వాక్రా మహిళలకు చెందిన రూ.18 కోట్ల అంతర్గత రుణాలివ్వాలని, వడ్డీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 90 రోజుల్లో అత్యాచార, లైంగిక దాడి కేసులను పరిష్కరించాలన్నారు. కుటుంబాలను, జీవితాలను చిత్తు చేస్తున్న మద్యం, మత్తు పదార్థాల విక్రయాలను నిలిపేయాలని, ఈ మేరకు అన్ని పార్టీలు స్పష్టమైన హామీలివ్వాలని కోరారు. వీటిని అమ్ముతున్న, ప్రోత్సహిత్తున వారికి కఠిన శిక్షలు విధించాలన్నారు. మత్తు పదర్థాలు నిషేధిస్తామని ప్రభుత్వం. సనాతన ధర్మం పేరుతో మహిళలను అణగదొక్కడానికి బిజెపి చూస్తోందని, ఆ పార్టీని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తొలుత చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చి సభికులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.పద్మ, సర్పంచ్ వై.చంద్ర దుర్గాభవాని, ఐద్వా గ్రామ అధ్యక్షులు వై.జయ, పాఠశాల చైర్మన్ వి.హైమావతి, ఉపాధ్యాయులు షేక్ కరీముల్లా, స్థానిక మహిళలు నాగేశ్వరమ్మ, పుష్పలత పాల్గొన్నారు.

పోరాటాలతో కేంద్రం మెడలు వంచాలి

(మొదటిపేజీతరువాయి)

వ్యతిరేకంగా జరిగిన పోరాటం సందర్భంగా 2021లో కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను విస్మరించిందని, దీన్ని నిరసిస్తూ రైతులు మరోసారి ఢిల్లీ సరిహద్దుల్లో పోరాడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోకుంటే రానున్న ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ కార్మికవర్గం పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసేలా నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం తెచ్చిందని, వీటి ద్వారా కార్మికులను బానిసలుగా మార్చుబూనుకుందని మండిపడ్డారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేయకుంటే కార్మిక వర్గ ఆగ్రహానికి గురవ్వాల్సి వస్తుందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ రైతుల సమస్యను పరిష్కరించని కేంద్ర ప్రభుత్వం నిర్బంధాల ద్వారా ఉద్యమాన్ని అణచాలని చూస్తోందని విమర్శించారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో పనిచేసే అనేక మంది మహిళలకు కార్మిక చట్టాలు, సౌకర్యాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయిస్తున్నాయని అన్నారు. స్కీమ్ వర్కర్లకు పని భద్రత, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిడిఎం నాయకులు ఎన్.రామారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, అందరూ ఐక్యమై ఈ కుట్రలను తిప్పికొట్టాని పిలుపు నిచ్చారు. ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు కె.కొండలు మాట్లాడుతూ రైతులు, కార్మికులు ఐక్యంగా పోరాడి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలని, అందుకోసం జరిగే ఢిల్లీ సభ, స్థానిక ఆందోళనల్లో భారీగా పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిఐటియు నరసరావుపేట పట్టణ కార్యదర్శి షేక్ సిలార్, రైతుసంఘం నాయకులు పుల్లారెడ్డి, పల్నాడు విజ్ఞాన కేంద్రం సభ్యులు కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.

రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ మృతి

మృతుడు గోకుల్ కృష్ణ వినోద్ కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఫోటో ఆల్బమ్ అందజేసేందుకు ద్విచక్ర వాహనంపై నరసరావుపేట వచ్చిన బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరుకి చెందిన ఫోటోగ్రాఫర్ గోకుల్ కృష్ణ వినోద్ కుమార్ (32) శనివారం జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు.అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిపై రొంపిచర్ల మండలం అన్న వరప్పాడు వద్ద ప్రమాదవశాత్తు గేదెలను ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. నరస రావుపేట నుండి ఏల్చురు వెళుతున్న క్రమంలో గేదెను ఢీ కొనడంతో కింద పడిన గోకుల కృష్ణ వినోద్ కుమార్ కు తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు 108 వాహనంలో అతని మృతదేహాన్ని నరసరావుపేట ఏరియా హాస్పటల్ శవాగారానికి తరలించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రొంపిచర్ల ఎస్సై రవీంద్ర పాల్ తెలిపారు. వినోద్‌కుమార్ కు తల్లిదండ్రులతో పాటు భార్య, కుమార్తె,కుమారుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

తల్లదండ్రుల చెంతకు తప్పిపోయిన పిల్లలు

ప్రజాశక్తి - చేబ్రోలు

మహాశివరాత్రి నాడు వడ్ల మూడి క్వారీ తిరునాళ్ళకు వచ్చి తప్పి పోయిన ఇద్దరు పిల్లలను వెతికి పట్టుకొని క్షేమం గా తల్లి దండ్రులకు పోలీస్ అధికారులు అప్పగించారు. శుక్రవారం కోపల్లె గ్రామానికి చెందిన బాపనయ్య కుమారుడు వయస్సు సుమారు మూడేళ్లు. మరో కుటుంబానికి చెందిన సుమారునాలుగేళ్ల పాప క్వారీ తిరుణాల్లో తప్పిపోయారు. ఈ విషయం తెలిసిన క్వారీ బందోబస్తు ఓవరాల్ ఇంచార్జి తెనాలి డిఎస్ పి.ఎం. రమేష్ తమ సిబ్బందికి ఆదే శాలు ఇచ్చారు. తప్పిపోయిన తమ పిల్లలను తిరిగి అప్పగించి నందుకు ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల కుటుంబ సభ్యులు తెనాలి డీఎస్పీ ఎం . రమేష్, పోలీస్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

750 కిలోల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు

అక్రమ వ్యాపారం గురించి సమాచారం అందు కున్న పౌర సరఫరాల అధికారులు జిల్లాలోని పలు రైస్ మిల్లులలో, వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి, సిబ్బంది శుక్రవారం రాత్రి నుండి శనివారం మధ్యాహ్నం వరకూ చేపట్టిన ఈ తని ఖీలలో 750 కిలోల పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వట్టిచెరుకూరు చమళ్ళముడి గ్రామములోని పద్మజ రైస్ మిల్లునకు సంబంధించిన లారీలో 300 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమముగా రవాణా చేస్తున్నట్లు గుర్తించి లారీని, అందులోని సరుకును స్వాధీనం చేసుకున్నారు.తర్వాత అదే మండలంలోని అనంతవరప్పాడు గ్రామములోని శ్రీవల్లి రైస్ మిల్లునకు సంబంధించిన లారీలో 250 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యమును గుర్తించారు.సదరు రైసుమిల్లును తనిఖీ చేయగా అక్కడా మరో 200 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలు గుర్తించారు. ఆయా అక్రమ నిల్వల దష్వా చమళ్ళమూడి రైస్ మిల్లు యజమాని కె. వెంకట సుబ్బారావు, అనంతవరప్పాడు రైస్ మిల్లు యజమాని దివ్వెల హరీష్ లపై 6-ఎ కేసు , క్రిమినల్ కేసులకు చర్యలకు సిఫార్సు చేశారు. వారి నుండి 750 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం, 2 లారీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలిపద్మ, యం. పద్మజ, ఎ. శివశంకర్, పి.దుర్గారావు, ఐ.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడి

గృహోపకరణాలు బయట విసిరేసిన ఓనర్

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలో న్యాయవాది లక్ష్మీనారాయణ కుమార్తె చదువుతున్న పాఠశాలకు సమీపంలో ఆ న్యాయవాది సుమారు రెండేళ్లుగా అద్దె భవనంలో నివసిస్తున్నాడు. తన కుమార్తె పదో తరగతి చదువు తోంది. ఇంటి యజమాని కోట శ్రీనివాసరావు ఇంటిని ఖాళీ చేయాలని కొన్ని రోజులు లక్ష్మీనారాయణకు చెప్పాడు. పదో తరగతి పరీక్షలు మార్చిలో అయిపోగానే వెంటనే ఇంటిని ఖాళీ చేస్తామని యజమానికి చెప్పాడు. ఆ మాటను పట్టించుకోని యజమాని కోట శ్రీనివాసరావు శనివారం తన బంధువులతో కలసి

లక్ష్మీనారాయణ ఇంట్లో ఉన్న సమయంలో ఇంట్లో సామాన్లు బయటపడేసి దాడి చేశారు. ఇరుగు పొరుగు వారి సహాయంతో ప్రభుత్వ వైద్యశాలకు ఉప్పు లక్ష్మీ నారాయణను తరలించారు సమాచారం అందుకున్న న్యాయవాదులు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి లక్ష్మీ నారాయణ పరామర్శించారు జరిగిన సంఘటన వివ రాలను తెలుసుకున్నారు. న్యాయవాదిపై దాడి చేయడం హేయమైన చర్య అని, సోమవారం నిరస నగా నల్లబ్యాడ్జీలతో విధులు బహిష్కరిస్తామని చెప్పా రు. పరామర్శించిన వారిలో సీనియర్ గట్ల సత్య నారా యణ రెడ్డి, కష్ణమూర్తి, జూపల్లి కృష్ణారావు ఉన్నారు.

బాపట్ల జిల్లాలో సిద్ధం సభ నేపథ్యంలో

పల్నాడులో ట్రాఫిక్ ఆంక్షలు

పల్నాడు జిల్లా ఎస్పీ వై .రవి శంకర్ రెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాపట్ల జిల్లా కొరిశపాడు మండలంలో ఆదివారం జరగనున్న 'సిద్ధం' సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో ప్రజలు సభకు విచ్చేసే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వాహనాలను దారి మళ్లించనున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ వై .రవి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చిలకలూరిపేట పట్టణం నుండి ఒంగోలు వైపు వెళ్లే కార్లు, ద్విచక్ర వాహనాలు ఆటోలు మాత్రమే చిలకలూరిపేట నుండి పసుమర్రు గ్రామం మీదుగా పర్చూరు చీరాల, త్రోవ గుంట ఒంగోలు వైపు వెళ్లాలని సూచించారు. చిలకలూరి పేట పట్టణం మీదుగా ఒంగోలు వైపు వెళ్లే లారీలు , భారీ వాహనాలు చిలకలూరిపేట పట్టణం నుండి నరసరావ పేట ఎస్.ఆర్.కె.టి సెంటర్, సంత మాగులూరు అడ్డరోడ్డు జంక్షన్, వినుకొండ, దర్శి మీదుగా ఒంగోలు వైపు గుంటూరు వచ్చే నరసరావుపేట, సంతమాగులూరు అడ్డరోడ్డు జంక్షన్, వినుకొండ దర్శి మీదుగా ఒంగోలు వెళ్లాలన్నారు.16 వ నంబర్ జాతీయ రహదారిపై చిలకలూరిపేట నుండి బొల్లాపల్లి టోల్ ప్లాజా వైపుకు ఎటువంటి వాహనాలను అనుమతించరని, కేవలం 'సిద్ధం' సభ ప్రాంగణానికి వచ్చు వాహనాలను మాత్రమే అనుమతించ నున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు నేడు ఉదయం 6 గంటల నుండి అమలులోకి రానున్నట్లు పేర్కొన్నారు.

10,14వ వార్డుల్లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - మాచర్ల

బాబు షఉ్యరిటీ-భవిష్యత్ గ్యారెంటీ అంటూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం 10,14వ వార్డులో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిర్మాణాత్మమైన అభివృద్ధి, ఉపాధితో కూడిన సంక్షేమాన్ని అందించే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. ఈ మేరకు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తమ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మరెడ్డిని గెలిపించి ప్రజాస్వామ్య విలువలను కాపాడవలసిందిగా కోరారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం పేరుతో అర్హులైన వారి ఇంట ఉన్న పిల్లల అందరికి ఏడాదికి రూ 15వేలు చొప్పున ఇస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, బాలశౌరి, షేక్ జానిబాషా, పత్తిపాటి నాగేంద్ర, వేముల మంగమ్మ, బత్తుల భవాని శంకర్ పాల్గొన్నారు.

'యువతను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి యువతను మోసం చేశారని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షులు రాఘవరావు విమర్శించారు. సత్తెనపల్లి పట్టణంలోని రఘురాం నగర్ టిడిపి ప్రజావేదికలో టిడిపి నేతలు శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 35 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని వారంతా కూడా రాష్ట్ర అభివద్ధి కోసం టిడిపికి ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక గంజాయి మద్యం లాంటి మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మన్నవ శారదా దేవి టిడిపి నాయకులు తోట అంబికా తోరటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కట్టమూరులో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గుంటూరు మాజీ మేయర్ కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి మండలం కట్టమూరులో కన్నా నాగరాజు శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మ్యానిపెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, పేదరికం రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. టిడిపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సాగర్ మాత మహోత్సవాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం విజయపురిసౌత్ లో ప్రముఖ పుణ్య క్షేత్రమైన సాగర మాత మహెూత్సవాలు శనివారం తో ఘనంగా ముగిసాయి.ఆలయ విచారణ గురువులు జోసెఫ్ బాల సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమిష్టి దివ్యబలిపూజా కార్యక్రమానికి గుంటూరు పీఠాధిపతి చిన్నాబత్తిని భాగ్యయ్య హాజరయ్యారు. విజయపురిసౌత్ కు చేరుకున్న పీఠాధిపతులకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి బాణాసంచా, బ్యాండ్ మేళాలతో గుడి వద్దకు తీసుకువచ్చారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, కంచర్లపాలెం
టెండరు నోటీసు

తేది : 9-3-2024

గుంటూరుజిల్లా, తెనాలి మండలం, కంచర్లపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం, కంచర్లపాలెంలో ఈ క్రింది తెలుపబడిన పనులను ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది. 21-03-2024 ఉదయం 11 గం.ల వరకు ఈ క్రింది సంతకం దారునిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. సకాలంలో రాని టెండర్లు, ధరావత్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయం పనివేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

వ.నెం.	2024-25 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	2024-25 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు PH సామానులు సప్లయ్ చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	100-00
2.	2024-25 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు చేతిపంపు సామానులు సప్లయ్ చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	100-00
3.	2024-25 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు స్టేషనరీ సామానులు సప్లయ్ చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	50-00

సం॥ శ్రీ జె.వినయ్‌బాబు,
పంచాయతీ కార్యదర్శి, కంచర్లపాలెం

గ్రామ పంచాయితీ కార్యాలయము, ఎరుకలపూడి
టెండరు నోటీసు

తేది : 9-3-2024

గుంటూరుజిల్లా, తెనాలి మండలం, ఎరుకలపూడి గ్రామపంచాయతీ కార్యాలయం ఎరుకలపూడిలో ఈ క్రింది తెలుపబడిన పనులను ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది. 21-03-2024 సాయంత్రం 3-00 గం.ల వరకు ఈ క్రింది సంతకం దారునిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. సకాలంలో రాని టెండర్లు, ధరావత్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయం పనివేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

వ.నెం.	2024-25 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	2024-25 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు PH సామానులు సప్లయ్ చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	100-00
2.	2024-25 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు చేతిపంపు సామానులు సప్లయ్ చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	100-00
3.	2024-25 సం॥నకు గ్రామపంచాయతీకి అవసరమగు స్టేషనరీ సామానులు సప్లయ్ చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	50-00

సం॥ శ్రీ జె.వినయ్‌బాబు,
పంచాయతీ కార్యదర్శి (ఇన్‌ఛార్జి), ఎరుకలపూడి

ఆస్పత్రికి చేరిన వైద్య పరికరాలను పరిశీలిస్తున్న వైద్యులు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్

సత్తెనపల్లి ఆస్పత్రికి నూతన పరికరాలు

రూ.30 లక్షలతో ఎముకల ఆపరేషన్ సామగ్రి

ప్రజాశక్తి - సత్తెనపల్లి

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో ఎముకల ఆపరేషన్ చేయడానికి అవసరమైన పరికరాలు ఆస్పత్రికి శనివారం చేరాయి. సుమారు రూ.30 లక్షలతో రాష్ట్ర ప్రభుత్వం వీటిని సమకూర్చింది. ఇందులో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కె.రామకృష్ణ కృషి ఎంతో ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణ్‌రావు చెప్పారు. పరికరాలను త్వరలోనే సిద్ధం చేసి ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ ఎముకలు విరిగిన వారికి ఇప్పటి వరకు చిన్న చిన్న ఆపరేషన్‌లు మాత్రమే ఇక్కడ చేసేవారని, ఇకనుంచి మేజర్ ఆపరేషన్లు కూడా గుంటూరుకు పంపించే పని లేకుండా ఇక్కడే చేస్తారని చెప్పారు. పరికరాల మంజూరుకు సహకరించిన మంత్రి అంబటి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ సుజాత, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, సూపర్వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాసరి నారాయణ జయంతి సందర్భంగా

మే 4న 'కాశీ నగర్ 1947' విడుదల

ప్రజాశక్తి-సత్తెనపల్లి

శ్రీగణేష్ దేవి మూవీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లో చిత్రకరించిన 'కాశీ నగర్ 1947' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ హైదరాబాదులోని డిజి క్వెస్ట్ స్టూడియోలో శరవేగంగా జరుగుతున్నట్లు చిత్ర దర్శకులు చిత్తజల్లు ప్రసాద్ తెలిపారు. సత్తెనపల్లి పట్టణంలోని కార్తికేయ రెసిడెన్సికి శనివారం వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చిత్ర నిర్మాత కదిరి రమాదేవిరెడ్డి ఖర్చుకు వెనకాడకుండా రూపొందిస్తున్నారని అన్నారు. ఈ చిత్రాన్ని మే 4న దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి రోజున విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. సినిమా చాలా బాగా వచ్చిందని, ఇందులోని నటీనటులకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఉన్న చెన్నకేశవ మాస్టారు ప్రధాన విలన్ జగన్నాథ పట్నాయక్‌గా ఈ సినిమాలో కనిపించనున్నారని తెలిపారు. ప్రముఖ న్యాయవాది ఎంవి సుబ్బారెడ్డి ఎస్పీగా, పల్నాడు జిల్లా ఆంధ్రప్రభ మేనేజర్ షేక్ సైదా సర్కిల్ ఇనెస్పెక్టర్‌గా కనిపిస్తారని అన్నారు. మరికొంతమంది సత్తెనపల్లిలోని కళాకారులకు ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చి ప్రోత్సహించామని చెప్పారు. ఈ సినిమాను ఆదరించి ప్రోత్సహించాలని కోరారు.

రోడ్డు పనులకు బ్రేకులు

- మున్నాళ్ల ముచ్చటగా జనం సంతోషం
- కిలోమీటరుకే పరిమితమైన నిర్మాణం

ప్రజాశక్తి - బెల్లంకొండ

ఏళ్ల తరబడి తాము పడుగున్న ప్రయాణ ప్రయాసలు ఇక ఉండబోమని జనం సంతోషించినా అంతరం వారి ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారింది. మండలంలోని మారుమూలు గ్రామమైన వెంకటాయపాలెం రహదారి దెబ్బతిని ప్రయాణం కష్టమవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు పలుమార్లు విన్నవించుకున్నారు. దీంతో మన్నెసుల్తాన్‌పాలెం నుండి వెంకటపాలేనికి 14 కిలోమీటర్ల పాటు రూ.3.14 కోట్లతో బీటీ రోడ్డు మంజూరైంది. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు వారాల కిందట పనులనూ ప్రారంభించారు. అయితే కిలోమీటరు మాత్రమే రహదారిని వేసి తర్వాత పనులు ఆపేశారు. దీనికితోడు రోడ్డు వేసే పేరుతో రహదారి మొత్తాన్ని గుంతలమయం చేయడంతో గతం కంటే మరీ కష్టంగా ప్రయాణం మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ మార్గంలో రాకపోకలంటే భయంగా ఉందని, ఒళ్లు హూనమవుతోందని, గర్భిణులు, ఇతర రోగులు, వృద్ధుల కష్టాలైతే చెప్పనలవి కాదని గ్రామస్తులు వాపోతున్నారు. తమ వాహనాలు సైతం దెబ్బతింటున్నాయని వాహనదార్లు ఆవేదనకు గురవుతున్నారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నారు.

సిపిఎం అభిమాని సత్యాదేవి మృతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నివాళులర్పిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్, ఇతర నాయకులు... ఇన్‌సెట్లో సత్యాదేవి (ఫైల్)

మండలంలోని మానుకొండు వారిపాలేనికి చెందిన సిపిఎం అభిమాని తియ్యగూర సత్యాదేవి (72) శుక్రవారం రాత్రి మరణించగా అంత్యక్రియలను శనివారం పూర్తి చేశారు. సత్యాదేవికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు కాగా భర్త గంగిరెడ్డి ఉపాధ్యాయునిగా ఉంటూ యుటిఎఫ్‌లో పని చేశారు. ఆయన కూడా సిపిఎం అభిమాని కాగా ఇటీవలే మరణించారు. సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంతరెడ్డికి సత్యాదేవి స్వయాన అత్త. ఆమె భౌతికకాయాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, వై.రాధాకృష్ణ, సీనియర్ నాయకులు ఎన్.కాళిదాసు, కాపు శ్రీనివాసరావు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సభ్యులను తన బిడ్డల్లా భావించి ఆప్యాయంగా చూసేవారని, పార్టీ అంటే ఎంతో అభిమానంతో ఉండేవారని చెప్పారు. నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో సిపిఎం చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పి.సుబ్బారావు, నాయకులు కె.శ్రీనివాసులురెడ్డి, జి.మల్లీశ్వరి, ఎస్.బాబు, ఎస్.లూథర్, టి.ప్రతాప్‌రెడ్డి, టి.సుబ్బారెడ్డి, ఎస్‌కె.ఫైరోజ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎ.మోహన్, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేట ఏరియా ప్రభ

ఊళ్లకు తిరిగొచ్చిన ప్రభలు

ప్రజాశక్తి - నరసరావుపేట

మహాశివరాత్రి అంటే నరసరావుపేట చుట్టుపక్క ప్రజలకు గుర్తొచ్చేది కోటప్పకొండ తిరుణాళ్ల. దీనిని ఇక్కడ ప్రబల పండగగా పిలుస్తుంటారు. మూడ్రోజులపాటు నరసరావుపేటలో విద్యుత్ కాంతుల ప్రభలతో ఎంతో సందడిగా జరిగిన శివరాత్రి శనివారం ప్రశాంతంగా ముసింది. దాదాపు నరసరావుపేట చుట్టుపక్కల అన్ని ప్రాంతాల నుండి కోటప్పకొండకు వెళ్లిన ప్రభలు శనివారం తిరిగికి ఆయా ప్రాంతాలకు చేరుకున్నాయి.

ఒంటరి ముస్లిమ్ మహిళలకు రంజాన్ కానుకలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కానుకలు అందిస్తున్న పుల్లారావు తదితరులు

ముస్లిములకు గత టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని, టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రాగానే ఆ పథకాలను పునరుద్ధరిస్తామని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పట్టణంలోని అడ్డరోడ్డు వద్దగల అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సంస్థతోపాటు కెఎన్‌ఎ సంస్థ సంయుక్తాధ్వర్యంలో స్థానిక సుభాని నగర్‌కు చెందిన ఒంటరి ముస్లిమ్ మహిళలకు కానుకలను శనివారం పంపిణీ చేశారు. పుల్లారావు మాట్లాడుతూ ఒంటరి మహిళలను గుర్తించి రూ.2,500 నుంచి రూ.5 వేల విలువైన 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వం ముస్లిములకు రంజాన్ తోఫా అందించగా వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని, పైగా ధరల పెంనును కానుకగా ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత వల్ల సామాన్యులు పండగలూ చేసుకోలేని దుస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో ఆసిస్ట్ సంస్థ రంజాన్ కానుకలు అందించడం అభినందనీయమన్నారు. జనసేన నాయకులు టి.రాజారమేష్ మాట్లాడుతూ ముస్లిమ్ మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్న జగన్ సంక్షేమాన్ని మాత్రం విస్మరించారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన కూటమికి అండగా నిలవాలని కోరారు.

వైభవంగా కళ్యాణోత్సవం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని అచ్చంపేట రోడ్డులోని శ్రీ దుర్గా అన్నపూర్ణేశ్వర సమేత కాశి విశ్వేశ్వర స్వామికి మంత్రి అంబటి రాంబాబు శనివారం రాత్రి పట్టు వస్త్రాలు సమర్పించారు. మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణోత్సవం నిర్వహించారు.

మానవ తప్పిదాల వల్లే 95 శాతం ప్రమాదాలు

కెసిపి భద్రతా వారోత్సవాల్లో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు

ప్రజాశక్తి - మాచర్ల

మాట్లాడుతున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు

దేశ ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధిలో ప్రమాదాల నివారణ అత్యంత ప్రధానమైన అంశమని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు అన్నారు. స్థానిక కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీలో జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా జరిగే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం పారిశ్రామికంగా పురోగమిస్తున్న సమయంలో ప్రమాదాల నివారణ కూడా ప్రత్యేకమైన అంశంగా మారిందన్నారు. ప్రమాదాల నివారణ కోసం జాతీయ స్థాయిలో కొన్ని విభాగాలు ఏర్పడ్డాయని వాటి ఆధ్వర్యంలో నివారణ కోసం అనేక సూచనలు సలహాలు అందిస్తున్నాయని అన్నారు. పరిశ్రమల్లో కానీ, రహదారులపై కానీ జరిగే ప్రమాదాల్లో 95 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలు వల్లే జరుగుతున్నాయని వివరించారు. ప్రమాదం బారిన పడిన కుటుంబ పరిస్థితి ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు. కెసిపి సంస్థ విలువలకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని, అందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కెసిపి జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ మాట్లాడుతూ కెసిపి వ్యవస్థాపకులు వెలగపూడి రామకృష్ణ జయంతి రోజున జాతీయ భద్రత దినోత్సవం కూడా కావడంతో ఆయన జయంతిని భద్రతా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్లే జీరో యాక్సిడెంట్ అవార్డు సంస్థ అందుకుంటున్నామని అన్నారు. అంచలంచల వ్యవస్థతో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కెసిపి అధికారులు జి.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రామకోటేశ్వరరావు, సాంబశివరావు, కిషోర్, కార్మికులు పాల్గొన్నారు.

ఓటమి.. జీవిత పాఠాన్ని నేర్పుతుంది

వర్సిటీలో విశిష్ట మహిళా పురస్కారం అందుకున్న సినీనటి రాధిక

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ నటి రాధిక శరత్‌కు 2023 విశిష్ట మహిళా పురస్కారాన్ని వర్సిటీ విసి పి రాజశేఖర్ అందజేశారు. అనంతరం రాధిక మాట్లాడుతూ మహిళలు తమను తక్కువ అంచనా వేసుకోవద్దని తమపై నమ్మకం ఉంచుకోవాలన్నారు. జీవితంలో స్థిరపడాలనే భావన ఉన్నప్పుడు నిరంతరం శ్రమిస్తే విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని వాటిని తట్టుకొని నిలబడి తాను ఈ స్థితిలో నిలిచానని వెల్లడించారు. పనిని నమ్ముకున్న వాళ్ళు ఎప్పటికీ నష్టపోరని తెలిపారు. విజేతలు ఎంతమంది ఉన్నా వారు విజేతలుగా పరిగణించ బడుతున్నారంటే వారు శ్రమించిన వారేనని, విజేతల గురించి చెప్పుకోవడం కంటే నిరంతరం కష్టపడితే ఆ విజయాలు మిమ్ములను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తా యని సూచించారు. ముఖ్యంగా మహిళలు ఆత్మవిశ్వాసాన్ని ఎప్పటికీ కోల్పోవద్దన్నారు. తెలుగు సినీ పరిశ్రమ తనను నటిగా నిలిపిందని తెలుగుతోపాటు తమిళం, మలయాళం, హిందీ భాషలలో ఎన్నో చిత్రాలలో తాను నటించానని పేర్కొన్నారు. వాటితో పాటు పలు టీవీ సీరియల్ లోనూ నటించినట్టు పేర్కొన్నారు. తెలుగు లో ఏఎన్ఆర్, శోభన్ బాబు, చిరంజీవి అంటే తనకు అభిమానమని చిరంజీవిని ఫైటింగ్ ఫ్రెండ్‌గా భావిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న తెలుగు హీరోల్లో జూనియర్ ఎన్టీఆర్‌ను అభిమానిస్తానని ఆయన చిత్రాల్లో ఎక్కువగా చూస్తానని అన్నారు. చాలామంది సినీ ఇండస్ట్రీకి రావాలని కోరుకుంటారని ప్రభాస్‌గా, మహేష్ లాగ నటించాలని ఇలా ఎన్నో కోరికలు ఉన్నా కూడా ఈ స్థాయికి వచ్చి నిలబడాలంటే నిరంతర శ్రమ అనేది తప్పకుండా ఉండాలన్నారు. తనను గుర్తించి నాపై అభిమానం చెబుతూ విశిష్ట మహిళ ప్రతిభ పురస్కారాన్ని అందించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి సర్వదా రుణపడి ఉంటానని విసి ప్రొఫెసర్ రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. వీసి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సమాజంలో విశిష్ట మహిళలను గుర్తించి వారిని ఏఎన్ యూ సన్మానించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సొసైటీలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ఎంతోమందిని విశ్వవిద్యాలయం గుర్తించిందన్నారు. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో 300 చిత్రాల్లో నటించిన రాధిక ఎటువంటి క్యారెక్టర్ లోనైనా ఒదిగిపోతుం దన్నారు. తను నటించిన స్వాతిముత్యం సినిమా ఆస్కార్ అవార్డుకు నామినేట్ అవ్వటం జరిగిందని గుర్తు చేశారు. చిన్న, పెద్ద హీరోలతో పాటు క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా రాధిక పరిణితి చెందిన నటిగా ప్రశంసలు పొందారని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మార్గదర్శకాలను అన్ని విశ్వవిద్యాల యాలు పాటిస్తున్నా యన్నారు. అందులో భాగంగానే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఇప్పటివరకు దక్కని హోదాలను మహిళలకు కేటాయించమన్నారు. రిజిస్ట్రార్ పదవి , ఓ ఎస్ డి పదవి ప్రొఫెషనల్ కోర్సులకు ఆర్డినేటర్ పదవులను మహిళలకు కేటాయించి వారిలో పరిపాలన నైపుణ్యాలను వర్సిటీకి వినియోగించుకుంటున్నట్లు పేర్కొ న్నారు. సమాజంలో ఆడ మగ అనే భేదం ఉన్న మనుషులమనే


మాట్లాడుతున్న రాధిక

మాట్లాడుతున్న వీసీ

భావన గుర్తు ఎదగాలన్నారు. మహిళలు కులం, మతం, ప్రాంతం వంటి రంగాలలో ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపేలా నేటి తరం విద్యార్థులు, పరిశోధకులు అధ్యయనం చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య పి .వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, ఓ ఎస్ డి ఆచార్య కే. సునీత, ప్రిన్సిపాల్స్ ఆచార్య సిహెచ్ స్వరూపారాణి, ఏ. ప్రమీలరాణి, పి. సిద్ధయ్య, ఈ. శ్రీనివాసరెడ్డి, కె. గంగాధర్ రావు, పి. జాన్సన్, మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కేవీ. శాంతి శ్రీ, పాలక మండలి సభ్యులు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. కిరణ్మయి, బాలికల వసతి గహాల చీఫ్ వార్డెన్ ఆచార్య వెంకటరత్నమ్మ, పీజీ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ జి. అనిత, యు జి సి కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణ సత్య, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు మహిళల స్థితి గతులను తెలుపుతూ ఆలో చింపచేసాయి.

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళా ఉద్యోగులు

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ రంగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైద్యుల తో పాటు వివిధ హోదాల్లో ఉన్నవారిని రాయల్ కాప్స్ అధినేతలు శనివారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలను గౌరవించేందుకు రాయల్‌కాప్స్ అధినేతలు చేస్తున్న కృషిని ఆయన అభినం దించారు. మహిళా ఉద్యోగులు చేస్తున్న సేవలు అద్భుతంగా ఉంటున్నాయని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ శైలజ, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆషా లతో పాటు వివిధ రంగాల్లో రాణించించిన వారందరికీ డాక్టర్ కిరణ్ కుమార్ అభినందనలు తెలిపారు. రాయల్ కాప్స్ అధినేతలు బి బాలాజీ, దేవి నాయుడు, డాక్టర్ శివ కుమార్ పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

పొన్నూరును అభివృద్ధి చేస్తా

దళిత ఉద్యమ నేత కత్తి పద్మారావును కలిసిన అంబటి మురళికృష్ణ

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

మానవతావాదులు సేవా తత్పరులు రాజకీయాల్లోనే ఉంటూ ప్రజలకు సేవలు అందించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి అని ప్రముఖ సాహితీవేత్త, దళిత హక్కుల ఉద్యమ నేత కత్తి పద్మారావు వ్యాఖ్యానించారు. శనివారం వైసిపి అభ్యర్థి అంబటి మురళి కృష్ణపొన్నూరు అంబేద్కర్ నగర్ లోని పద్మారావు నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. రాజకీయరంగంలో తాను నిస్వార్థంగా పని చేస్తానని, పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటానని ఈ సందర్భంగా అంబటి మురళీ కృష్ణ పద్మారావుకు వెల్లడించారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, పొన్నూరును అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలనేదే తన ఆశయమని వివరి ంచారు. ఈ సందర్భంగా కత్తి పద్మారావు మాట్లాడుతూ వర్తమాన రాజకీయాలలో సేవాస్ఫూర్తి కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తూనే, పొన్నూరులో బజరంగ్ ఫౌండేషన్ గత ఏడాదిన్నర కాలంగా చేస్తున్న విస్తృత సేవా కార్యక్రమాలను గమనించాన న్నారు. రాజకీయాలు నిస్వార్థ సేవలకు ప్రతిరూపంగా ఉండాలే తప్ప, అదనపు ఆదాయ మార్గంగాను - ఆస్తులను పెంచుకునే అవకాశంగాను ఉండరాదని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించారని ఈ సందర్భంగా పద్మారావు వ్యాఖ్యానించారు. సేవా స్ఫూర్తిలోనే ప్రజా స్వామ్య స్ఫూర్తి దాగి ఉందని, కనుక వర్ధమాన నాయకునిగా ప్రతి అడుగు తాడిత పీడిత జనుల సంక్షేమం వైపే వేయాల్సిందిగా అంబటి మురళీకృష్ణకు కత్తి పద్మారావు సూచించారు.



ఎస్‌బిఐ బ్రాంచీల వద్ద రేపు నిరసనలు : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధ మని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఎస్‌బిఐ వెంటనే వివరాలు ప్రకటించాలని కోరుతూ ఈ నెల 11న అన్ని ఎస్‌బిఐ బ్రాంచీల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బ్రాంచీల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు మార్చి 6 నాటికి వివరాలు ప్రకటించాలని ఆదేశించినా వెల్లడించకుండా మూడు నెలల సమయం కోరడం బిజెపిని రక్షించడానికేనని విమర్శించారు. 16,518 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో వచ్చాయని, అందులో 55 శాతం బిజెపికే చెందాయని, కార్పొరేట్లకు కొమ్ముకాసేలా వారి ప్రయోజనాల కోసం కేంద్రం పని చేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రవి, ఈమని అప్పారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామారావు

తహాశీల్దార్‌కు సమస్యను వివరిస్తున్న బాధిత రైతులు, నాయకులు

ప్రభుత్వం పట్టించుకుని సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల : అగ్ని ప్రమాదం సంభవించి 51 రోజులు అయ్యిందని, తహశీల్దార్ కార్యాలయం వద్ద దీక్షలు ప్రారంభించి 9రోజులు గడిచినప్పటికీ కనీసం అధికారుల నుండి స్పందన కూడా లేదని నాయకులు విమర్శించారు. దుగ్గిరాల తహాశీల్దార్ కార్యాలయం వద్ద అగ్నిప్రమాద బాధిత రైతుల రిలే దీక్షా శిబిరం శనివారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తహాశీల్దార్‌కు నాయకులు, రైతులు సమస్య పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు.సమస్యను వివరించారు. సబ్‌కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చామని సమస్యను తక్షణం పరిష్కరించాలని కోరారు. రైతులు నష్టపోతే ప్రభుత్వం స్పందించే తీరు ఇదేనా ప్రభుత్వం నుండి, యజమాని నుండి ఎటువంటి హామీ లభించలేదని అసహనం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అర్జీలో పేర్కొన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో నష్టపోయిన పసుపు రైతుల కమిటీ కన్వీనర్ వి వెంకట రామయ్య, మండల నాయకులు జెట్టి బాలరాజు, వై శివయ్య సిహెచ్ పోతురాజు, ఏ శ్రీనివాసరావు , రైతులు నాదెండ్ల చంద్రశేఖర్ కె రంగారెడ్డి బివి శేషగిరి పి శివకృష్ణ ఎల్ కృష్ణారెడ్డి సీతారామిరెడ్డి ఎల్ నాగేశ్వరెడ్డి వి రమేష్ బాబు తదితరులున్నారు.

సుమేధాలో పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గంటూరు

మరో 9 రోజుల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉన్నం దున శక్తినంతా కూడ గుట్టకొని, పట్టుదలతో, ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలని టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులతో పరీక్షల ప్రిపరేషన్‌పై ప్రసంగించారు. ప్రతి క్రికెటర్ తన చివరిలో ఎలా అయితే తన శక్తినంతా కూడగట్టుకొని ఎలా పోరాడతాడో మీరు కూడా రాబోయే పరీక్షలకు సిద్ధమవటే కాకుండా, చదివినవి బాగా రాయాలని అన్నారు. అలాగే జీవితంలో పదో తరగతి సర్టిఫికెట్ ఎంతో ముఖ్యమైందని అన్నారు. దానిలో మార్కులు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రాంబాబు పాల్గొన్నారు.

మెమొంటో అందచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

షాక్ కొడుతున్న బడా బకాయిలు!

• 22 ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బిల్లుల చెల్లింపు పెండింగ్ • ఈ ఏడాది జనవరి ఆఖరికి చెల్లించాల్సిన మొత్తం రూ.13,69,99,543

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యుత్ పంపిణీ సంస్థలు నష్టాల్లో ఉన్నాయంటూ ఎడాపెడా చార్జీలు, సర్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీ లు, పెనాల్టీలతో వినియోగదారులను బెంబే లెత్తిస్తున్న విష యం తెలిసిందే. విద్యుత్ బిల్లుల చెల్లింపు గడువు తేదీ దాటి ఒక్క రోజు ఆలస్యమైనా పెనాల్టీల పేరిట సామాన్యులు, పేదల ముక్కుపిండి వసూలు చేసే విద్యుత్ శాఖకు పెద్ద బిల్లులు, పెద్దల బిల్లుల వసూ ళ్లలో అలసత్యం కొట్టొచ్చినట్టు కనబడు తోంది. వివిధ ప్రభుత్వ శా ఖలు విద్యుత్ బిల్లులు కోట్ల రూపా యలు చెల్లించకున్నా వసూళ్ళ విష యంలో మీన వేషాలు లెక్కిస్తున్నారు. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ ఎపిసిపిడిసిఎల్‌కు ప్రతి నెలా ప్రభుత్వ కార్యాలయాలు లక్షల రూపా యల బిల్లులు బాకీలు పడుతున్నాయి. ధని కులు నివాస ముండే కొన్ని కాలనీల్లో వేలకు వేలు బకాయిలు ఉంటున్నా యి. నియోజకవర్గస్థాయిలో అయితే, ఒక్క పోస్టల్ శాఖ వారు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు తక్కువగా ఉంది. మిగిలిన అన్ని ప్రభుత్వ కార్యాలయలు వేలు, లక్షల రూపాయల్లో విద్యుత్ బిల్లులు బకాయి లున్నాయి. కొన్ని ప్రభుత్వ కార్యాలయా లైతే సంవత్సరాల నుంచి కోట్ల రూపా యల బకాయిలు ఉన్నట్లు సంబంధిత అధికారుల సమాచారం. విద్యుత్ బకా యిలు చెల్లించాలని కోరుతూ ఆయా కార్యాలయాలకు పలుమార్లు నోటీసులు పంపినా ప్రయోజనం లేదని చెబు తున్నారు. ముఖ్యంగా చిలకలూరిపేట లోని విద్యుత్తు శాఖ కార్యాలయం కూడా బాకాయిలు చెల్లించాల్సి ఉంది. నియోజక వర్గస్థాయిలో సబ్ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయ పరిధిలోని 22 ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ బకాయిలు సుమారు మూడేళ్ల నుంచి పేరుకు పోయాయని,ఈ ఏడాది జనవరి 31వరకు మొత్తం రూ.13,69,99,543 రావాల్సి ఉందని ఆ శాఖకు చెందిన వారు చెబు తున్నారు. అది కూడా జనవరి 31 నాటికి రావాల్సి ఉందని, వాటికి ఫిబ్రవరి విద్యుత్ బిల్లులు కూడా కలుపుకోవాల్సి ఉంటుం దని అంటున్నారు. సంస్థకు రావాల్సిన బాకీలలో ముఖ్యంగా నియోజకవర్గ పరి ధిలో రూ.13,69,99,543.01 బాకీ ఉన్నాయి. వాటికి ఎటువంటి అపరాధ



CENTRAL POWER DISTRIBUTION CORPORATION OF A P LIMITED
SUB-ELECTRICITY REVENUE OFFICE :: CHILAKALURIPET

STATEMENT SHOWING THE GOVT. HOD WISE CB TO END OF 31.01.2024

DEPARTMENT NAME	O.B 01.01.24	DEMAND 01.24	COLLECTION 01.24	CB 31.01.24
Agricultural	281144.56	18029.00	2895.00	296278.
animal husbandary	132949.16	11619.00	68.00	144500.
AP FIBER NET	976386.02	57932.00	40230.00	994088.
APSIDC	445063.81	32611.00	0.00	477674.
apsrtc	5245.22	105615.00	105615.00	5245
bc welfare	154086.00	24173.00	0.00	178259
education	2885641.85	376990.00	98170.00	3164461
Finance(trasury)	28780.87	2115.00	0.00	30895
fire	15482.50	1730.00	0.00	17212
home	519317.09	46743.00	0.00	566060
irrigation	0.00	0.00	0.00	0
law	57629.93	11765.00	50681.00	1871
mark yard	65289.34	29621.00	37415.00	5749
Medical and Health	2061731.27	52182.00	1126.00	211278
municipality	13368393.45	1184167.00	56165.00	1449639
Panchyat Raj	103659686.72	3729500.00	70954.00	10731823
postal	-16.70	2315.00	285.00	201
railway	0.09	30399.00	30400.00	[illegible]
revenue	6103313.19	86922.00	0.00	619023
rto office	55729.55	3203.00	0.00	5893
social welfare	804917.96	42652.00	116.00	84749
telecom	22608.13	517171.00	517171.00	2260
Grand Total	131643380.01	6367454.00	1011291.00	[illegible]

రుసుం ఉండదని అధికారులు చెప్పారు. మున్సిపాలిటి చెల్లించాల్సిన విద్యుత్ బకా యిలు రూ.1,44,96,395.45, పంచా యతీరాజ్ కార్యాలయం బకాయి రూ.10,73,18,232.72 , పోస్టల్ శాఖ రూ.2,013.30, వ్యవసాయ శాఖ కార్యా లయం రూ.2,96,278.56, యానిమల్ హస్బెండరీ శాఖ రూ.1,44,500.16 , ఏపీ ఫైబర్ నెట్ రూ.9,94,088.02 ,ఆర్టీసీ డిపో రూ.5,245.22, బీసీ వెల్ఫేర్ రూ.1,78, 259, విద్యాశాఖ రూ.31,64,461.85, ఫైనాన్స్ (ట్రెజరీ) కార్యాలయం రూ.30,895.87, ఫైం ‍(అగ్ని మాపక శాఖ) శాఖ రూ. 17,212.50, హోం (పోలీసు శాఖ) రూ.5,66, 060.09, లా (న్యాయ శాఖ) శాఖ రూ.18,713.93, మార్కెట్ యార్డు రూ.57,495.34 పైసలు,మెడికల్ అండ్ హెల్త్ శాఖ రూ.21,12,787.27 పైస లుగా రెవిన్యూ (తహశీల్దార్ కార్యాలయా లు) శాఖ రూ. 61, 90,235.19, వాహన తనిఖీ అధికారి (ఆర్.టి.ఓ) కార్యా లయం రూ.58, 932.55, సోషల్ వెల్ఫేర్ శాఖ రూ.84,7,453.96,టె లి కాం శాఖ రూ.22,608.13 బకా యిలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

పేదలు, నిరుపేదలకు ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ బిల్లుల చెల్లింపులో ఆలస్యమైతే పెనాల్టీలు లేకుండా చేయాలని వారు కోరు తున్నారు. తెల్ల కార్డు దారులందరికీ 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలకు విద్యుత్ వాడకం నిబంధన లేకుండా చూడా లని కోరుతున్నారు.

ముప్పరాజువారిపాలెంలో ఆర్‌బికె ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలం ముప్పరాజువారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని శనివారం బొల్లా బ్రహ్మ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సహకరిస్తు న్నట్లు చెప్పారు. నాడు టిడిపి హయాంలో జన్మభూమి కమిటీ ల పేరుతో అనేక దోపిడీలు చేశారని, ప్రజా ధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. వినుకొండ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఇంకా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అభివృద్ధి ని చూసి ఓర్వలేని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జివి ఆంజనేయులు, కోర్టుల ద్వారా అడ్డుకుంటు న్నారని అన్నారు. పేదలు ఆర్థికంగా బల పడకుండా అన్ని విధాలా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

ప్రజాశక్తి - మాచర్ల

వైఎస్ జగన్‌మెహన్‌రెడ్డి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చి ప్రజారోగ్య రక్షణకు పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. స్థానిక 24వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శని వారం ఉదయం ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఓల్డ్ టౌన్‌కి చెందిన వారు నూతన పిహెచ్‌సి వైద్య సేవలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు బోయ రఘురామిరెడ్డి, బత్తుల ఏడుకొండలు, కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావు, అబ్దుల్ జలీల్, డాక్టర్లు బృంగా లక్ష్మీ ప్రసన్న, ఆలపాటి అరుణ్‌కుమార్, సూపర్‌వైజర్ తాళ్ళూరి నాగేశ్వరరావు, లక్ష్మయ్య, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సిద్ధం' సభతో ప్రజలకు అవస్థలు: టిడిపి

ప్రజాశక్తి -బెల్లంకొండ

వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ప్రజలను నానా విధాలుగా ఇబ్బందులు పాలు చేసి ఇప్పుడు దిగిపోతా కూడా సిద్ధం పేరుతో బహిరంగ సభలు నిర్వహిస్తూ సామాన్య ప్రజల్ని అవస్థలకు గురి చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆరో పించారు.మేదరమెట్లలో జరిగే సిద్ధం సభకు ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల నుండి ఆర్టీసీ బస్సులను బహిరంగ సభలకు వినియోగిస్తూ ప్రయాణికులకు బస్సు సౌకర్యం లేకుండా చేసు న్నారన్నారు. అమరావతిలో జరిగే అమరేశ్వరుని రథోత్సవానికి వెళ్లడానికి బస్సులు లేకుండా చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాడని ధ్వజ మెత్తారు. జాతీయ రహదారిని సైతం దిగ్బంధం చేసి ట్రాఫిక్ మళ్లించి సామాన్య ప్రజలను ఇక్కట్ల పాలు చేస్తున్న ఈ ముఖ్యమంత్రిని క్షమించ కూడదని విమర్శించారు.

అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్రజలను పట్టించుకోకుండా మాయమాటలతో కల్లబొల్లి కబుర్లు చెప్పి ఇప్పుడు బహిరంగ సభలు పెట్టి మోసపూరిత మాటలు చెప్తున్న జగన్‌కు సిద్ధం సభలే చివరి సభలుగా మిగులుతాయని విమర్శిం చారు. అభివద్ధిలో చంద్రబాబు నాయుడుకి ఎవరు పోటీ పడలేరని ఆయన విజన్ ముందు ఏ నాయకుడైనా దిగదుడుపేనన్నారు.

పెదకూరపాడులో జెబిపి ర్యాలీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ)తరపున పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా లింగంగుంట్ల కి చెందిన సారెకుక్క చిరంజీవి పోటీ చేస్తారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయకుమార్ అన్నారు. పెదకూరపాడులో శనివారం అభ్యర్థి చిరంజీవితో పాటు విలేకరుల సమావేశం నిర్వహించారు. రాయితీల కాదు కావాల్సింది అధికారంలో భాగస్వామ్యం కావాలని ఆ దిశగా పార్టీ అధినేత, తాము కృషి చేస్తున్నామని చిరంజీవి అన్నారు. తొలుత పెదకూరపాడులో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో మహం కాళి వెంకట్రావ్, ఎస్.రత్నం, చిట్టెమ్మ, బి.జగన్నాథం, ఎం.యెహెూ షువా, ఎ.కొటేశ్వరమ్మ, ప్రశాంత్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు శనివారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు సురేష్, రేఖ, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు అందజేస్తున్న పౌష్టికాహారం

గ్రామాల్లో సిఐఎస్ బలగాల కవాతు

ప్రజాశక్తి-ఈపూరు

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ముందస్తు చర్యలో భాగంగా మండలంలోని కొండ్రముట్ల, కొచ్చర్ల,అంగలూరు గ్రామాల్లో వినుకొండ రూరల్ సీఐ యు సుధాకర్ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్(సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) బల గాలతో ఫ్లాగ్ మార్చ్ శనివారం నిర్వహించారు.ఎన్నికలు సమీ పిస్తున్న వేళ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ఉండేందుకు ప్రధాన వీధులలో పోలీసు కవాతు నిర్వహించినట్లు సిఐ సుధాకర్ తెలిపారు. ఆయనతో పాటు ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్ ఉన్నారు.

బీటెక్ విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

ప్రజాశక్తి-అచ్చంపేట

మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అచ్చంపేటకి చెందిన బీటెక్ విద్యార్థి పి.రాజరాజేశ్వరికి ఉచిత ల్యాప్ టాప్ అందజేశారు. రాజేశ్వరి గుంటూరులోని ఎన్ ఆర్ఐ కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. విద్యార్థి తండ్రి పి.ఏడుకొండలు టైలర్. కుమార్తె చదువుకు ల్యాప్ టాప్ అవసరమైన సమాచారం తెలుసుకున్న ఫౌం డేషన్ నిర్వాహకులు భానుప్రకాష్ సమాచారం తెలుసుకొని మాగులూరి కృష్ణారావు చేతుల మీదుగా విద్యార్థినికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు వి. రాణి, వి.కోటయ్య, జి.కోటేశ్వరరావు, టి.ఆంజనేయిలు. బి శ్రీను, కె.చంటి, వి.మల్లిఖార్జునరావు, టైలర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.గాంధీ, కిరణ్,మౌలాలి, విజయ్ పాల్గొన్నారు.

విరమరాజుపల్లిలో కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని విరమరాజుపల్లి గ్రామం శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి జాగరణ లో భాగంగా శు క్రవారం సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం,ఊరేగింపు నిర్వ హించారు. అనంతరం రాత్రి పది గంటల పన్నెండు గంటల వరకు పలు కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే, బొల్లా బ్రహ్మానాయుడు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భార్య లీలావతి, మాచర్ల టిడిపి ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు పెండ్యాల. పుల్లా రావు, కని గండ్ల. రామ, కోటేశ్వరరావు, పెండ్యాల. మోహనరావు, దొగి పర్తి. స్వామి, పెండ్యాల. సురేష్ ,మునిరెడ్డి, జెట్టి. శ్రీని వాసరావు, సాయి పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే ప్రకటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కొండా శివరామిరెడ్డి

రాబోయే ఎన్నికలకు ముందుగానే రాజకీయ పార్టీలకు ఇచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని, ఎస్‌బిఐ మరో 116 రోజులు గడువు అడగటం ప్రజాభిప్రాయాన్ని, సుప్రీం ఆదేశాలను బేఖాతరు చేయటమేనని పలువురు వక్తలు విమర్శించారు. శనివారం సుప్రీం కోర్టును మోసగిస్తున్న ఎస్‌బిఐ అనే అంశంపై స్థానిక అరండల్‌పేటలో అవగాహన ఆధ్వర్యంలో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు గత నాలుగేళ్లలో అమ్మిన బాండ్లు, వాటిని కొన్న వారి సమాచారం ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేలోగా అందించాలని, 13వ తేదీలోగా ఎలక్షన్ కమిషన్ ఆ వివరాలు బహిర్గతం చేయాలని ఆదేశించిందన్నారు. సుప్రీం తీర్పును అమలు చేయటంలో ఎస్‌బిఐ విఫలం అయ్యిందన్నారు. ఎస్‌బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసి వివరాలు ఇవ్వలేకపోగా, మరో 116 రోజులు కావాలంటుందని విమర్శించారు. ఎపి లీగల్ ఫోరం కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ ఎస్‌బిఐ అధికారులు కేంద్రబ ఒత్తిడితోనే జూన్ 30 వరకూ గడువు అడిగారని ఎన్నికలు ముగిసే వరకూ బాండల వివరాలు వెల్లడించకుండా పన్నిన పన్నాగమే ఇదన్నారు. తమ కార్యకలాపాలన్నింటినీ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బండ్లకు సంబంధించిన వివరాలు కొద్దిరోజుల్లో ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదన్నారు. ఈ సమావేశంలో ఇంజినీర్ ఎన్.సదాశివం, అధ్యాపకులు కె.జయకుమార్, విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో 'ఇండియా టుడే' చిత్రీకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కన్నడ సినీమాల్లో ప్రతినాయకుడు పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్న మార్కాలి నటన ప్రేక్షకులను కట్టిపడేస్తుందని సిని దర్శకుడు దిలీప్ రాజా అన్నారు. రాజా స్వీయదర్శకత్వంలో షూటింగ్ జరుపుకుంటున్న ఇండియా టుడే సినీమా సన్నివేశాలను తెనాలి ప్రాంతంలో చిత్రీకరించారు. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ తనయుడు శివరాజ్ కుమార్, విజయ్ ఆంటోనిలతో నటించిన మర్కాలిపై కోర్టు, జైల్ సన్నివేశాలను చిత్రీకరించారు. ఇప్పటికే 16 సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నట్లు మార్కాలి తెలిపారు. కన్నడలో తనను 'కాళీ' అని పిలుస్తారని అన్నారు. దర్శకులు దిలీప్ రాజా ద్వార తెలుగు చిత్రంలో పరిచయమవ్వడం అదృష్టమని పేర్కొన్నారు. దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతు ఇప్పటికే నిర్మాణంలో ఉన్న 'బాబుజి' సినిమా లేటవ్వడంతో ఇండియా టుడె టైటిల్ తో నూతన చిత్రం చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు.

ఏపీఎస్పీలో 3 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి :మహాశివరాత్రి సందర్భంగా ఏపీఎస్పీలో గల దేవాలయ ప్రాంగణంలో శనివారం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ కమాండెంట్ వి రత్న ప్రారంభించారు. 3000 మందికి అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ అడిషనల్ కమాండెంట్ రామకష్ణ, దేవాలయ కమిటీ సభ్యులు కృష్ణారావు, శివాజీ, శ్రీనివాసరావు , దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి :జిల్లా ప్రజా ఆరోగ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులచే జిల్లా అంధత్వ నివారణ కమిటీ సహకారంతో మంగళగిరి మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని ప్రజా ఆరోగ్య పరిరక్షణ సమితి శని వారం ఒక ప్రకటన పేర్కొంది. అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేయబడుతుందని, ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

ఆలయంలో నందమూరి వసుంధరాదేవి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - మంగళగిరి : నందమూరి బాలకృష్ణ భార్య వసుంధరాదేవి శనివారం శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. నందమూరి బాలకృష్ణ, నారా లోకేష్, మతుకుమిల్లి భరత్ వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించేలా శ్రీలక్ష్మీనరసిం హాస్వామి ఆశీస్సులు కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరంపర ఫౌండర్స్ డాక్టర్ సుమిత్ర,మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు మున్నంగి శివశేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

'సిద్ధం' సభకు 200 బస్సులు..

8000 బిర్యానీ ప్యాకెట్లకు ఆర్డర్

ప్రజాశక్తి - మంగళగిరి: వైయస్సార్సీపి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా మేదరమెట్లలో సిద్ధం సభ పదో తేదీన జరుగుతుంది. ఈ సభకు మంగళగిరి నియోజవర్గం నుండి వేలాది మందిని తరలించడానికి వైసిపి నాయకులు రంగం సిద్ధం చేశారు. 200 బస్సులు పెట్టి, బస్సుకు 40 మంది చొప్పున తరలించేందుకు 8000 బిరియాని ప్యాకెట్లకు ఆర్డర్ ఇచ్చారు. మంగళగిరి డిపో నుండి 23 బస్సులను, ఇవిగాక కార్లు, ఇతరేతర వాహనాల ద్వారా తరలించడానికి కృషి చేస్తున్నారు. మంగళగిరి డిపోలో ఉన్న బస్సులు 33. ఈ బస్సుల్లో గత రెండు రోజుల నుండి మహాశివరాత్రి ఉత్సవాలు జరగడంతో ఎక్కువ భాగం ఉత్స వాలు పెట్టారు. ఈ ఉత్సవాలు పూర్తయి తిరిగి వచ్చిన బస్సులు మరల సిద్ధం సభకు వెళుతున్నాయి. దీంతో స్థానిక ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రైవేట్ వాహనాల్లోనే గత రెండు రోజుల నుండి ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం సాయంత్రం వరకు బస్సు సర్వీసులు ఉండకపోవచ్చునని డిపో అధికారులు తెలిపారు.

జన సమీకరణ పై సమీక్ష

మంగళగిరి నియోజకవర్గం నుండి ఈనెల 10వ తేదీన మేదరమెట్లలో జరిగే సిద్ధం సభకు జన సమీకరణ పై శనివారం మంగళగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మురుగుడు లావణ్య నివాసములో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో హాజరైన యాత్రికులు

పెదకాకాని ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి: మహాశివరాత్రి కల్యాణ బ్రహ్మోత్సవాలు పెదకాకాని మల్లేశ్వరస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భ్రమరాంబ అమ్మవారిని శనివారం బాలాత్రిపురసుందరి అలంకారంలో భక్తులు దర్శించు కున్నారని ఆలయ ఉపకమిషనర్ దాసర శ్రీరామ వరప్రసాదరావు, ధర్మకర్తల మండలిచైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య శనివారం ఆలయాన్ని సందర్శించారు. ఆలయ మర్యాదలు, మంగళహారతులతో ఆలయ అర్చకులు, పాలకవర్గం వారికి స్వాగతం పలికారు. మనోహరనాయుడు కు ఉపకమిషనర్ తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పాలక మండలి సభ్యులు జి.సుబ్బాయమ్మ, కె.శివరత్నాలు, టి.రవీంద్ర, కె.నాగేశ్వరమ్మ, జి.మల్లేశ్వరరావు, జి.వెంకటరావు, సిహెచ్ అరుణ, పి.వెంకటేశ్వరరావు, ఎం.జ్యోతి, కె.పార్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామి కళ్యాణం

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి పట్టణంలోని సీతానగరం సోమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి సోమేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ఇఓ బి.శివారెడ్డి ఆధ్వర్యంలో దాతలు ఎ.వెంకటేశ్వరరావు, అరుణ, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి అన్నసంతర్పణ నిర్వహించారు.

చేనేత కార్మికులకు రాట్నాలు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో చేనేతకు చేయూత అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా అత్యాధునిక రాట్నాల పంపిణీ 12వ విడత కార్యక్రమాన్ని శనివారం ఆటోనగర్‌లో నిర్వహించారు. చేనేత లబ్ధిదారులకు ఈ రాట్నాలను టిడిపి, జనసేన, కాపు సంక్షేమ సేన నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,కాపు సంక్షేమ సేన మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తిరుమలశెట్టి కొండలరావు మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, టిడిపి అధికార ప్రతినిధి గుత్తికొండ ధనంజయరావు, నాయకులు కారంపూడి అంకమ్మరావు, జగ్గారపు రాము, జనసేన పార్టీ నాయకులు మునగపాటి మారుతీరావు, జంజనం సాంబశివరావు,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు ఆర్కే ఆర్థిక సాయం

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ఎం టీ ఎం సీ పరిధిలోని గ్రామానికి చెందిన చెరుకు వెంకటేష్, షేక్ జానీ బేగం వేరువేరు రోడ్డు ప్రమాదాలలో గాయపడి, చికిత్స పొందుతూ ఇంటి వద్ద ఉంటున్నారు. విషయం తెలుసుకున్న మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇరువురు బాధితులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున, 20వేలను స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు ద్వారా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు బొమ్మా రెడ్డి రాజా రామిరెడ్డి, దొంతి రెడ్డి వెంకట శివరామకష్ణారెడ్డి, ఉయ్యూరు శివరామిరెడ్డి, షేక్ నాగుల్, షేక్ బాషా, అలాం బుడే, ప్రభుదాస్, వెంకటేశ్వర్లు, సాంబయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పరిశీలన

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక మారీసుపేట పట్టణ ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఆరోగ్యశ్రీ కార్డులను డాక్టర్ వి.దేవికారాణి శనివారం పరిశీలించారు. లబ్దిదారులకు పంపిణీ చేశారు. చనిపోయిన వారు, పట్టణం విడిచి వెళ్ళినవారికి సంబంధించిన కార్డులను జిల్లా వైద్యాధికార్యాలయానికి పంపనున్నట్లు ఆమె వెల్లడించారు. కార్డుల పరిశీలనలో ఆరోగ్య విస్తరణాధికారి ఎ.బాలచంద్రమౌళి, డిఇవో డి.సత్యనారాయణ ఉన్నారు.

నేడు కొండపాటూరులో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి, పెదనందిపాడు

యార్లగడ్డ రామయ్య, జయప్రద ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఉదయం 9 గంటలకు కాకుమాను మండలం కొండపాటూరులో ని ఉన్నత ప్రాథమిక పాఠశాలలో 23వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు యార్లగడ్డ అంకమ్మ చౌదరి శనివారం ప్రకటనలో తెలిపారు. ఇక్కడ పరీక్ష చేయించుకున్న వారికి ఆపరేషన్ అవసరమైనచో ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, పెదకాకానిలోని శంకర్ కంటి ఆసుపత్రి వద్ద ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. తెలిపారు, పరీక్షల కోసం వచ్చేవారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ , ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్సును వెంట తెచ్చుకోవాలని సూచించారు. కంటి పరీక్షల నిమిత్తం వచ్చిన వారందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెదనందిపాడు, కాకుమాను మండల పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా వారు కోరారు.

హాఫ్‌పేటలో ఆర్‌బికె ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :ఆర్‌బికె కేంద్రాలను గ్రామస్థాయిలో ఏర్పాటు చేయటం ద్వారా అనేక మంది రైతులకు విస్తృత ప్రయోజనాలు చేకూరుతాయని తెనాలి ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. తెనాలి మండలం కొలకలూరు-3 హాఫ్ పేటలో ఆర్బికె సెంటర్‌ను,స్థానిక నేతలతో కలిసి శనివారం ఎమ్మెల్యే ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్‌బికెల ద్వారా లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని తెలియజేసారు. విత్తనాల సబ్సిడి, ఎరువులు పంపిణి ఇలా ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చన్నారు. కొలకలూరు ఆర్‌బికెలో రూ.4.99 కోట్లు సంక్షేమ పథకాలు అందజేసామన్నారు. తెనాలి మండల వ్యాప్తంగా రైతులకు రూ.28.23 కోట్లు లబ్ధి చేకూరిందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ధర్మరాజుల చెన్నకేశవులు, హాఫ్ పేట సర్పంచ్ టి యర్రయ్య, మండల వ్యవసాయాధికారి జి ప్రేమ్ సాగర్, ఎఇ వెంకటేశ్వర్, ఎంపిటిసి ఇసుకపల్లి సుందరరావు, రైతులు పాల్గొన్నారు.



ఆర్‌బికెను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

చిలకలూరిపేట సభకు ప్రధాని రాక

17 లేదా18న ఉమ్మడి ప్రచారానికి శ్రీకారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బిజెపితో పొత్తు ఖరారు అయిన నేపథ్యంలో చిలకలూరిపేటలో ఈనెల 17న టిడిపి, జనసేన నిర్వహించనున్న ఉమ్మడి బహిరంగ సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా హాజరు కానున్నారు. ప్రధాని మోడీ షెడ్యూలు ప్రకారం ఈనెల 17 లేదా 18న రాష్ట్రానికి రానున్నారని ఈమేరకు ఈ రెండు రోజుల్లో ఒక రోజు చిలకలూరిపేట సభ నిర్వహిస్తున్నట్టు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఈసభకు భారీగా జనసమీకరణ చేయనున్నామని తెలిపారు. కనీసం 10 నుంచి 15 లక్షల మందిని సమీకరించాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈసభ ద్వారా రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడిగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. ఈమేరకు టిడిపి అధినేత చంద్రబాబు ఢిల్లీ నుంచి పల్నాడు జిల్లా నాయకులకు తగిన సూచనలు ఇచ్చారు. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం సమీపంలో సభా స్థలాన్ని శనివారం పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్సీ వేంపాడ చిరంజీవిరావు, టిడిపి నేతలు పత్తిపాటి పుల్లారావు, పెందుర్తి వెంకటేష్, చదలవాడ అరవిందబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాజా రమేష్ పరిశీలించారు. ఈసభలో ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు. టిడిపితో పొత్తు తరువాత తొలిసారిగా నరేంద్రమోడీ రాష్ట్రానికి రానుండటంతో రాజకీయ పరిణామాలువేగంగా మారనున్నాయి.

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరుసంస్థల ప్రతినిధులు

న్యూట్రిపై టుడేతో చలపతి ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజి బెంగుళూరు న్యూట్రిఫైటుడే ప్రైవేటు లిమిటెడ్‌తో ఎంఒయు కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. పారిశ్రామిక శిక్షణ, సహకార పరిశోధన, ప్రాజెక్టులు, పారిశ్రామిక సందర్శన మొదలైన వాటి కోసం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు శనివారం న్యూట్రిఫైటుడే సీనియర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డి.నవ్య, కళాశాల ప్రిన్సిపాల్ రామారావు ఒప్పందపత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా నవ్య మాట్లాడుతూ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న డైటరీ సప్లిమెంటరీ సెక్టార్‌లో విభిన్నమైన కొత్త ఉత్పత్తులను విపణిలోకి తీసుకురావటం, అధునాతన పరిజ్ఞానం అయిన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి, ప్రపంచ వ్యాప్తంగా బాధ్యతాయుతమైన పోషకార, వాణిజ్యీకరణను ప్రోత్సహించటం పట్ల న్యూట్రిఫైటుడే కట్టుబడి ఉందన్నారు. ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ యుఎస్‌లోని మేరీల్యాండ్ ఈస్ట్రన్‌షోర్ యూనివర్సిటీతో, గుంటూరు ప్రభుత్వ వైద్యశాలతో వంటి 35 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని, తద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌కు, అధ్యాపకులకు చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు అభినందనలు తెలిపారు.

ముమ్మరంగా ముందస్తు ప్రచారం

వీక్షణం

సార్వత్రిక ఎన్నికల షెడ్యూలుకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారంపై దృష్టి సారించాయి. ఇప్పటికే టిడిపి, వైసిపి తరుపున ఎంపిక అయిన అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. అభ్యర్థుల ప్రచారంతో పాటు జిల్లాలో పార్టీల అధినేతల సభలు కూడా భారీగా జరగనున్నాయి. ఆదివారం వైసిపి మేదరమెట్ల వద్ద దక్షిణ కోస్తా జిల్లాల కార్యకర్తలతో సిద్ధం సభకు భారీగా జన సమీకరణ చేస్తోంది. ఈ సభలో సిఎం జగన్ వైసిపి ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయ నున్నారు. వైసిపి మేనిఫెస్టోలో పింఛన్ల పెంపు, రుణమాఫీ, ప్రస్తుత నవరత్నాలను మరింత మెరుగ్గా కొనసాగింపు ఉండవచ్చునని ఆ పార్టీ వర్గాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి. సిద్ధం సభకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి భారీగా జనసమీకరణకు వైసిపి నేతలు గత వారం రోజులుగా కసరత్తుచేస్తున్నారు.జిల్లా నుంచి కనీసం ఐదు లక్షల మందిని సిద్ధం సభకు తీసుకువెళ్లాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఈమేరకు నియోజకవర్గాల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రధానంగా డ్వాక్రా మహిళలు, వాలంటీర్లు, వైసిపి కార్యకర్తల తరలింపుపైనే దృష్టి సారించారు. అలాగే ఈనెల 17న చిలకలూరిపేటలో టిడిపి, జనసేన కలిసి ఉమ్మడి బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభలోనే ఈ రెండు పార్టీల మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. ఈ సభలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి నేతలు కూడా పాల్గొంటారని తాజాగా టిడిపి నాయకులకు సమాచారం అందింది. ఈ మేరకు ఏర్పాట్లు ప్రారంభించారు. టిడిపి,జనసేన ఇప్పటికే నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఈనెల 5వ తేదీన జయహో బిసి సదస్సు నిర్వహించారు. జనసేన, టిడిపి కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరు అయ్యారు. పవన్ కల్యాణ్, చంద్రబాబు విడుదల చేసిన బిసి డిక్లరేషన్‌లో బిసిలకు పలు హామీలు ఇచ్చారు. బిసిల్లో 50 ఏళ్ల నిండిన పేదలకు పింఛన్లు, సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు,స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు అమలు, ఇద్దరుకు మించి పిల్లలు ఉన్నా రిజర్వేషన్లు వర్తింపు, బిసి యువతకు రూ.10 వేల కోట్లతో నిధి ఏర్పాటు, పీజీ విద్యార్థులకు ఫీ రీఎంబర్స్‌మెంట్, స్టడీ సర్కిల్, విద్యోన్నత పథకాలను పునరుద్ధరణ, శాశ్వత కుల ధృవీకరణ జారీ తదితర హామీలు ఇచ్చారు. మరో వైపు కాంగ్రెస్, వామపక్షాలు కూడా ఇండియా కూటమి తరుపున జిల్లాలో అన్ని స్థానాల్లో పోటీకి సన్నద్ధం అవుతున్నాయి. పిసిపి అధ్యక్షురాలు షర్మిల మంగళగిరిలో నిర్వహించిన సభలో రాష్ట్రానికి బిజెపి, టిటిపి. వైసిసి చేసిన అన్యాయాన్ని ప్రముఖంగా ప్రస్తావించి కన్నీరుపెట్టుకున్నారు. టిడిపి,జనసేన బిజెపితో పొత్తుపెట్టుకోవడం వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్న వ్యతిరేకత వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమికి అనుకూలంగా మారు తుందని ఆ పార్టీల నాయకులు భావిస్తున్నారు. తాజా రాజకీయ పరిణామాల్లో బిజెపితో పొత్తు వల్ల తమకు మైనార్టీల ఓట్లు దూరం అవుతా యని టిడిపి నాయకులు అంతర్గత సంభా షణల్లో అభిప్రాయ పడుతున్నారు. అయితే ఎన్నికల నిర్వహణకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ మద్ధతుకోసం పొత్తు తప్పలేదని వారిలో వారే సమర్ధించు కుంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని 17 అసెంబ్లీ స్థానాల్లో ముస్లింలు, క్రిస్టియన్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. దీంతో వైసిపి, బిజెపిని వ్యతిరేకించే వారు టిడిపి, జనసేన వైపు మొగ్గు చూపకుండా అని వార్యంగా కాంగ్రెస్, వామ పక్షాలవైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి. వేర్వేరు కారణాల వల్ల వైసిపికి దూరమైన మైనార్టీలు, క్రిస్టియన్లు ఓట్లను టిడిపికి అనుకూలంగా మల్చుకోవాలన్న ఆపార్టీ నాయకుల ఆశలు బిజెపి పొత్తుతో గల్లంతు అయ్యాయి. మణిపూర్‌లో మైనార్టీలపై జరిగిన దాడులపై టిడిపి, వైసిపి మౌనం దాల్చడం వల్ల ఇప్పటికే మైనార్టీలకు చెందిన ఆయా సామాజిక తరగతులు వైసిపికి దూరం అయ్యాయి. ఇండియా కూటమిలో కీలకమైన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడిగా టిడిపి, జనసేన,బిజెపి,వైసిపి వ్యతిరేక ఓట్లను ఆకట్టు కునే అవకాశం ఉంది.

(ఎ.వి.డి.శర్మ)

కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ నియామకపత్రాలు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో రెగ్యులర్ చేసిన జిల్లాకు సంబంధించిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి శనివారం నియామక పత్రాలు అందజేశారు. నియామకపత్రాలు అందుకున్న వారిలో ల్యాబ్ టెక్నీషియన్లు 6గురు, పురుష ఆరోగ్య కార్యకర్తలు 87 మంది, మహిళా ఆరోగ్య కార్యకర్తలు 54 మంది ఉన్నారు. అలాగే 15 మంది ఫార్మశిస్టుల సర్టిఫికెట్లు పరిశీలించి, నియామక పత్రాలు అందించటానికి సంబందిత రీజనల్ డైరెక్టర్‌కు పంపించినట్లు డిఎంహెచ్ఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సూపరింటెండెంట్ సత్యం, స్టెనోగ్రాఫర్ సురేష్, పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగులతో డిఎంహెచ్ఒ

అబ్బురపరిచిన కళా ప్రదర్శనలు

తాడేపల్లి విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

మహాశివరాత్రి సందర్భంగా తాడేపల్లి విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్టముంట్స్ (క్యాట్) ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి వరకు జరిగిన మహాశివరాత్రి కళా జాగరణ సాంస్కృతిక ఉత్సవాల్లో చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు అబ్బురపరిచాయి. జానపదం, వెస్టరన్, కోలాటం, బాలబాలికల నృత్య ప్రదర్శనలు, కూచిపూడి, మహిళా బృందాల కోలాటాలు, జానపదం, పాటలు, పద్యాలు, ఏకపాత్రలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. వందలాది మంది హాజరై కళాకారులను మరింత ఉత్సాహపరిచారు. తాడేపల్లి గణేష్ కళా మందిరిరం వద్ద జరిగిన మహాశివరాత్రి కళాజాగరణ ఉత్సవాల్లో ఆరేళ్ల వయసు నుంచి అరవై ఏళ్ల వయసు వరకు పాల్గొన్న కళాకారులు కళలకు వయసుతో పని లేదని నిరూపించారు. తాడేపల్లి నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ కళారూపాలను ప్రదర్శించారు. మహాశివరాత్రి జాగరణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలు కళలకు పుట్టినిల్లు అయిన తాడేపల్లి మంచి ఊపును ఉత్సాహాన్ని ఇచ్చాయి.

సభలతో మాట్లాడుతున్న ఎస్.వెంకట్రావు, హాజరైన ప్రజలు

కళ మానవ నైజం

సాంస్కృతిక ఉత్సవాల సభలో వక్తలు

మానవ పుట్టుకతో పాటు కళ కూడా పుట్టిందని, కళలు మానవ జీవితంలో అల్లుకుపోయాయని రచయిత, ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకట్రావు, ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ రోటరేరియన్ అన్నె రత్నప్రభాకర్, ఎంటిఎంసి గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్టమెంట్స్ అసోసియేషన్ తాడేపల్లి అధ్యక్షులు జిఎస్ఆర్ మోహనరావు, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి కిరణ్, వి.చంద్రఓబుల్‌రెడ్డి, ట్రెజరర్ గోపు నాగరాజేష్, విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పి.మురళీకృష్ణ, ఎంబివికె బాధ్యులు పి.విజయ, ఎంటిఎంసి బాలోత్సవం కార్యదర్శి పి.శ్రీలక్ష్మి తెలిపారు. కళా జాగరణ సాంస్కృతిక ఉత్సవాల సభకు తాడేపల్లి విజ్ఞాన కేంద్రం బాధ్యులు గాదె సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా వక్తలు మాట్లాడుతూ ప్రతి మనిషిలో విలక్షణమైన గుణంతో పాటు కళ కూడా దాగి ఉంటుందని చెప్పారు. కళలు పెద్దఎత్తున అభివృద్ధి అయ్యి జనజీవన స్రవంతిలో భాగమయ్యాయని వివరించారు. ముఖ్యంగా జానపద కళలు జీవితంలో భాగంగా మారిపోయాయని తెలిపారు. గంగిరెద్దులు, బుడ్డబుక్కలు తదితర గ్రామీణ కళలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. బాలబాలికలు ఆటలకు పాటలకు కొంత దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జానపదాలు, కూచిపూడి తదితర కళలు బాలికలే ఎక్కువగా ప్రదర్శిస్తున్నారని, బాలురు కూడా కళలు ప్రదర్శించడానికి ఆసక్తి కనబర్చాలని ఆకాంక్షించారు. ప్రతి పేట, ప్రతి వీధి కళా కేంద్రంగా ఉండాలని కోరారు. మానసిక వికాసానికి విజ్ఞాన కేంద్రాలు అవసరమని చెప్పారు. ప్రజా కళలను సెల్‌ఫోన్ లాంటి ప్రసాద మాధ్యమాలు విధ్వంసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి మనం ఏమి చేశామనే ఆలోచనలో భాగంగానే తాడేపల్లి విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్ట్ మెంట్స్ అసోసియేషన్ తాడేపల్లి పని చేస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు కళలకు తమ సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. కళలతో పాటు మహిళలకు ఎంబ్రాయిడరీ, కుట్టు శిక్షణలో కూడా తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. కళాకారుల బృందం తరుపున కొట్టె కరుణాకరరావు, ఆర్‌వి రాఘవయ్య కళకారుల సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. గత వారం రోజులుగా కళా జాగరణ సాంస్కృతిక ఉత్సవాలు జయప్రదం చేయడానికి జి.అంజిరెడ్డి, డి.కోదండరామయ్య, బిట్రా రామారావు తదితరులు కృషి చేశారు.

విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న పిన్నమనేని మురళీకృష్ణ